



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు 8


## వికారాబాద్ జిల్లాలో మొదటి రోజు
# 249 నామినేషన్లు



◆ సర్పంచ్ స్థానానికి 162, వార్డు సభ్యుడి కోసం 87 నామినేష్లు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని 262 గ్రామ పంచాయతీలు, 2,198 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 262 సర్పంచ్ స్థానాలకు సంబంధించి మొదటి రోజు 162 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధికంగా యాలాల మండలంలో 29 నామినేషన్లు, అత్యల్పంగా బొంరాస్‌పేటలో 7 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే 2,198 వార్డు స్థానాల్లో 87 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అత్యధికంగా 25 నామినేషన్లు పెద్దేముల్ మండలాల్లో దాఖలయ్యాయి. అత్యల్పంగా ఒకే ఒక్క నామినేషన్ బొంరాస్‌పేటలో వేశారు.

## రంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు
# 264 నామినేషన్లు



పెద్ద తూప్రాన్‌లో నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్, కలెక్టర్

◆ సర్పంచ్ స్థానానికి 145, వార్డు స్థానానికి 119 నామినేషన్లు

◆ సర్పంచ్ స్థానానికి అత్యధికంగా ఫరూక్‌నగర్, వార్డు స్థానానికి శంషాబాద్‌లో

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 27) :** పల్లెల్లో పంచాయతీ ఎన్నికల హడావిడి జోరందుకుంది. తొలి విడత ఎన్నికల కోసం గురువారం అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించారు. మొదటి విడతలో 174 స్థానాలకు, 1,530 వార్డు స్థానాలకు డిసెంబర్11న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు మొత్తం 264 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో 174 సర్పంచ్ స్థానాలకు 145 మంది అభ్యర్థులు,అలాగే 1530 వార్డు స్థానాలకు 119 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. సర్పంచ్ స్థానాలకు సంబంధించి అత్యధికంగా 34 నామినేషన్లు ఫరూక్‌నగర్‌లో, అత్యల్పంగా 11 నామినేషన్లు

మిగతా 2లో

## తెరచి ఉన్న మ్యాన్‌హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదం




**చేవెళ్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 27):** చేవెళ్ల మున్సిపాలిటీలోని రంగారెడ్డి నగర్ కాలనీలో రోడ్డుపై మధ్యలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ ప్రమాదబరింతంగా మారింది. రోడ్డు మధ్యలో ఉన్న ఈ మ్యాన్‌హోల్‌పై నుంచి లారీలు వెళడంతో మూత విరిగిపోయింది. ప్రమాదం జరగకుండా మ్యాన్‌హోల్‌పై బండలు ఏర్పాటు చేశారు. ఆ బండలు కాస్తా విరిగి అందులో పడిపోయాయి. ప్రస్తుతం ఈ మ్యాన్‌హోల్ డేంజర్‌గా మారింది. రాత్రి వేళలో ద్విచక్రవాహన దారులు, కాలనీ వాసులు ఎవరైనా చూడకుండా వెళితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. మున్సిపల్ అధికారులు పట్టించుకొని మ్యాన్ హోల్‌పై మూత ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఎన్నికలకు సిద్ధం కావాలి



◆ ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దు

◆ ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు

◆ నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునచరణ చేసుకొని ఎన్నికల -నియమ నిబంధనలను క్షుణ్ణంగా చదవాలి

◆ ఎక్కడ తప్పులు దొరలకుండా నిధులు నిర్వహించాలి

◆ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష

2 లో

## పోలింగ్ స్టేషన్ వారీ డేటాను ఎక్సెల్‌లోకి మార్చాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,27):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఈఆర్ఓ అధికారులు సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో ఉన్న పోలింగ్ స్టేషన్ వారీ ఓటర్ డేటాను పీడీఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ చేసి, దానిని ఎక్సెల్‌షీట్ రూపంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను ఆలస్యం లేకుండా, తప్పుల్లేని విధంగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్

మిగతా 2లో

# రంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు 264 నామినేషన్లు

**మొదటిపేజీ తరువాయి...**
కొత్తూరులో, వార్డు స్థానాలకు సంబంధించి శంషాబాద్ మండలంలో అత్యధికంగా 31 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా అత్యల్పంగా చౌదరిగూడలో 5 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ప్రతి గ్రామంలో కాకుండా మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక క్లస్టరంగా ఏర్పాటు చేశారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేవారు ఆయా క్లస్టర్స్‌లో తమ నామినేషన్లను దాఖలు చేశారు. కేంద్రాల్లో పంచాయతీల వారీగా నామినేషన్ల కోసం కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించారు.

**నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి**

జిల్లాలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను గురువారం జనరల్ అబ్జర్వర్ పి. ప్రశాంత్ జీవన్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి, , జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. శంషాబాద్ మండలం పెద్దతూప్ర తండా, ముచ్చింతల్, మదనపల్లి పాత తండాలో పర్యటించారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ పత్రాలను క్షుణంగా పరిశీలించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని తెలిపారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామినేషన్ పత్రాలను దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందింఆచలని సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలను విధిగా పాటించాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉన్నా.. ఉన్నతాధికారరులను సంప్రదించాలని సూచించారు. అబ్జర్వర్ వెంట శంషాబాద్ ఎంపీడీవో మున్నీ, తహసీల్దారు తదితరులున్నారు.

సర్పంచ్ స్థానాల కోసం దాఖలైన నామినేషన్లు

| మండలం | పంచాయతీలు | నామినేషన్లు |
|---|---|---|
| ఫరూక్‌నగర్ | 47 | 34 |
| చౌదరిగూడ | 24 | 30 |
| కేశంపేట్ | 29 | 24 |
| కొత్తూరు | 12 | 11 |
| కొందుర్గు | 22 | 13 |
| నందిగామ | 19 | 16 |
| శంషాబాద్ | 21 | 17 |
| మొత్తం | 174 | 145 |

వార్డు సభ్యుడి కోసం దాఖలైన నామినేషన్లు

| మండలం | వార్డు స్థానాలు | నామినేషన్లు |
|---|---|---|
| ఫరూక్‌నగర్ | 410 | 19 |
| చౌదరిగూడ | 204 | 05 |
| కేశంపేట్ | 260 | 07 |
| కొత్తూరు | 110 | 22 |
| కొందుర్గు | 186 | 25 |
| నందిగామ | 170 | 10 |
| శంషాబాద్ | 190 | 31 |
| మొత్తం | 1,530 | 119 |

# ఎన్నికలకు సిద్ధం కావాలి




**వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (నవంబర్ 27)**: గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్ పి లతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు, ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమిక్ష నిర్వహించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు నిన్నటి నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు,ఏ ఆర్ ఓ లు,పి ఓ ,ఏ పి ఓ లకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని , నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని,ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకోని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లా లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 912 , అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 922 గుర్తించామని,క్లస్టర్ వారిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ మనోహర రాజు, తాండూర్ సుబ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ ఓ మంగీ లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ వారీ డేటాను ఎక్సెల్‌లోకి మార్చాలి

**మొదటిపేజీ తరువాయి...**
మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని ఎన్నికల డేటా మార్పిడి, మ్యాపింగ్ పనుల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,... పీఎస్ వారీ ఓటర్ డేటాను పీడీఎఫ్ నుంచి ఎక్సెల్‌లోకి మార్చే పనిని వేగవంతం చేయాలని సూచించారు. అలాగే, సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో హౌస్ నంబర్, పేరు, ఈపిక్ కార్డు నంబర్ ఆధారంగా ఓటరును వెతికే సెర్చ్ ఆప్షన్ కొత్తగా ప్రారంభించబడినట్టు ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని, 2002 పోలింగ్ మ్యాపింగ్ డేటాను వందశాతం ఖచ్చితమైన సెర్చింగ్‌తో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల డేటా పనుల కోసం అవసరమైన అదనపు సిబ్బంది, మరిన్ని కంప్యూటర్లు, ఇతర సాంకేతిక వనరులను తక్షణమే ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పనులు ప్రజల ఓటు హక్కుకు ప్రత్యక్షంగా సంబంధించిన అత్యంత కీలకమైనవని, అందులో



జాప్యం ఉండరాదని ఆయన నొక్కిచెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ డివిసనల్ అధికారి ఉపేందర్ రెడ్డి, హెచ్-సెక్షన్ సూపరింటెండెంట్ మతిన్, జిల్లాలోని ఈఆర్ఓ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పని పర్యవేక్షణను నిరంతరం కొనసాగించాలని, డేటా ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు మరింత సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# 3 సంవత్సరాలుగా గాలికి వదిలేసారు

## వ్యవసాయ మార్కెట్ ఎక్కడ

**మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 27)**: మణికొండ మున్సిపల్‌లోని సర్వే నెంబర్ 65 మణికొండ జాగీర్ ప్రభుత్వ స్థలంలో సమీకృత వ్యవసాయ మార్కెట్ నిర్మించాలని 3 సంవత్సరాల క్రితం మున్సిపల్ తీర్మానం చేసిందని బిఆర్ఎస్ పార్టీ అధికారిక ప్రతినిధి బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం ప్రయత్న లోపం కారణంగా ఆ ప్రదేశంలో వ్యవసాయ మార్కెట్ నోచుకోలేదని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కనుక నిర్మించి ఉంటే ప్రస్తుత మణికొండ మున్సిపల్ రోడ్లపై వెలసిన వీధి వ్యాపారులకు చక్కటి ఉపాధి కలిగి ఉండేదని అన్నారు. అంతే కాకుండా రోడ్లపై ఏర్పాటుచేసిన చిరు వ్యాపారులతో ట్రాఫిక్ సమస్య తగ్గి ఉండేదని అన్నారు. మణికొండ మున్సిపాలిటీ ఎంత చేతగాని వ్యవస్థగా మిగిలిందంటే ఒకటిన్నర సంవత్సరంగా ప్రభుత్వ ఆస్తులు సంర క్షించడం కోసం ప్రత్యేకంగా ఏర్పడ్డ హైడ్రా దృష్టికి కూడా ఈ విషయం తీసుకెళ్లలేదు. ప్రస్తుతం ఇదే సర్వే నెంబర్ 65లో బుల్కాపూర్ నాలా ఆధునీకరణకు నియమించిన ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ తమ లేబర్ క్యాంప్ కోరకు మొత్తం



భూమిని చదును చేసి బోర్వెల్ వేయడం జరిగిందని అన్నారు. ఒక ప్రైవేట్ కాంట్రాక్టరు చేసిన పని మున్సిపల్ పాలక సంఘం చేయలేకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వ స్థలం చేతులు మారక ముందే అధికారులు తక్షణమే స్పందించి ఖాళీ స్థలాన్ని కాపాడాలని అన్నారు.

## పెద్దేముల్ మండలంలో తొలిరోజు

# సర్పంచుకు 27, వార్డులకు 25 నామినేషన్లు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 27):** పెద్దేముల్ మండలంలో గురువారం మొదటి రోజు సర్పంచుకు 27, వార్డులకు 25 నామినేషన్ వచ్చాయని ఎంపీడీవో రతన్ సింగ్ తెలియజేశారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు మండలంలోని మంబాపూర్,నాగులపల్లి ,గోపాల్పూర్,కొండాపూర్,రుక్మాపూర్,రేగొండ,ఘాజీపూర్ తోపాటు పలు గ్రామాల నాయకులు సర్పంచ్, వార్డులకు నామినేషన్ వేశారు. మండలం లో నామినేషన్ సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసుకోకుండా



సెంటర్ వద్ద పెద్దేముల్ ఎస్సై శంకర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున వచ్చి నామినేషన్లు వేశారు.





## డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా...

# డా. లావణ్య రెడ్డి పదోన్నతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,27):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న డాక్టర్ సీహెచ్ లావణ్య రెడ్డికి డిప్యూటీ సివిల్ సర్జన్ హోదాకు ప్రభుత్వం పదోన్నతి ఇచ్చింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరంగవరంలో సిఏఎస్/ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసిన లావణ్య, ప్రజారోగ్య సేవల్లో చూపిన అంకితభావంతో ఈ పదోన్నతికి ఎంపికైంది. పదోన్నతి అనంతరం ఆమెను ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్య అధికార బృందంలో కీలకమైన డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిగా నియమించింది. ప్రజలకు ప్రాథమిక, అత్యవసర, నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత బలోపేతంగా అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. గురువారం మల్కాజిగిరి డివిజన్ వైద్య ఆరోగ్య కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓగా లావణ్య అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. బాధ్యతల స్వీకరణ సందర్భంగా కార్యాలయ వైద్య సిబ్బంది, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం తెలిపి అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ తర్వాత, డా.లావణ్య మాట్లాడుతూ,.. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి ఆదేశాలను అనుసరిస్తూ మల్కాజిగిరి వైద్య సేవలను మరింత సమర్థంగా విస్తరిస్తామని ప్రకటించింది. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో సౌకర్యాల పెంపు, వైద్య బృంద సమన్వయం, సేవల వేగం మరియు నాణ్యత మెరుగుదల ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తామని వివరించింది. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపింది.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

- కేసుల విచారణలో నాణ్యత పాటించాలి
- ముఖ్యంగా పోక్సో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, మహిళా, బాలికల కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- చెన్గోముల్ పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా అధికారులకు ఆదేశం



చన్గోముల్ ఎస్ భరత్ కుమార్ రెడ్డితో మాట్లాడుతున్న ఎస్పి స్నేహ మెహ్రా

**పూడూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః**
చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అకస్మిక తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను, సిబ్బంది విధుల నిర్వహణను, రికార్డుల నిర్వహణను, అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్ గదుల వంటి వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ చరిత్ర, పరిధికి సంబంధించిన వివరాలను, గతంలో మరియు ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్యను, ప్రస్తుతం విచారణలో ఉన్న మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల విచారణలో నాణ్యత పాటించి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలు మరియు బాలికలకు సంబంధించిన కేసులు, ఇతర గ్రేవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలైన దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్గోముల్ ఎస్.ఐ. భరత్ కుమార్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవలో స్నేహపు ముద్ర... రాంమోహన్‌కు

# జిల్లా అధికారుల వీడ్కోలు సన్మానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( నవంబర్, 27):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రాంమోహన్ కీసర ఆర్డీవో కార్యాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ అవుతున్న సందర్భంగా, జిల్లా అధికారులు ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన సభను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి, అలాగే తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రసంగిస్తూ,..

రాంమోహన్ చూపిన నిబద్ధత, సహకార దృక్పథం ఆదర్శనీయమని ప్రశంసించారు. శాఖల మధ్య సమన్వయం, అధికారులూ–సిబ్బందితో సత్సంబంధాలు, బాధ్యతల నిర్వర్తనలో ఆయన చూపిన నిజాయితీ అభినందనీయమని పేర్కొన్నారు. సేవలో మనవీయతను మేళవించిన వ్యక్తిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అనంతరం ఆయనను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి గౌరవాభివందనం సమర్పించారు.

ఈ సభలో డిఆర్డీఓ సాంబశివరావు, శేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీ లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకట్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అధికారులు మాట్లాడుతూ, కొత్త బాధ్యతల్లోనూ ఇదే కార్యదక్షత, సమన్వయ శైలితో సేవలు అందిస్తూ మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. రాంమోహన్ భవిష్యత్ ప్రయాణం విజయవంతమవాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ అధికారులు ఆయనకు వీడ్కోలు పలికారు.

# రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకోవాలి...

- రక్త దానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
- కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



తాండూరు ,మేజర్ న్యూస్ (నవంబర్ 27):
రక్త దానం చేసి మానవత్వన్ని చాటుకోవాలి అని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్‌బిఓఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని సాయిపూర్ వార్డులో గురువారం నాడు ఎల్ ఎన్ ఆర్ యువ సేన ఆధ్వర్యంలో శంకర కంటి అస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయడం మంచిది అని అన్నారు. యువత



సామాజిక సేవలో ముందు ఉండడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరల క్యాంప్ లకు అన్నీ విధాలుగా ముందు ఉంటున్న కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంకా నర్సిములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బంటు వేణుగోపాల్, నర్సిములు, బంటు మల్లప్ప, లు పాల్గొన్నారు. ఈ రక్తం దాన శిబిరం లో న్యాయవాది నర్సింగ్ రావు, తదితరులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి రక్త దానం చేసిన వారిని, పాల్గొన్న వారిని అభినందించారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 27): కొందుర్గు మండల కేంద్రానికి శివారు గ్రామమైన చెక్కలోనిగూడెం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దుల ముత్యాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి, బీఆర్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ముత్యాలకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాజేష్ పటేల్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఎ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, ఆకుల మాణయ్య, బి రత్నయ్య, జి విజయ్‌కుమార్, సి నరేష్, ఎన్ జంగయ్య, సి జనార్ధన్, తిరుపతి, పెంటయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజ

▶▶ భారీ సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు ▶▶ అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన కొత్తగూడ






కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): కలియుగ ప్రత్యక్ష దైవం హరిహరుల తనయుడు అయ్యప్పస్వామి పదునెట్టంబడి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. కందుకూరు మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన సాధ నాగేశ్వర్‌రెడ్డి 18 సార్లు అయ్యప్ప మాలాధారణ పూర్తి చేసకున్న సందర్భంగా గురువారం గురుస్వామి సాధ మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి అమృతహస్తాలతో 18 వ మెట్టు పూజలో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలకు పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య జంగిరెడ్డి భజన మండలి ఆద్వర్యంలో భజన కీర్తనలు పాడుతూ ప్రత్యే పడిపూజ చేశారు. పూజ ప్రాంతమంత అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగింది. పూజలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కిట్టు గురుస్వామి, పీసీసీ ప్రధానకార్యదర్శి



ఏనుగు జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి,పలు ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు తరలివచ్చారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్( నవంబరు 27): స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రంగారెడ్డి బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సోతర్ల సుదర్శన్ యాదవ్ ఆధ్వర్యంలో అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఆవులకాడి మహేష్ బీజేపీ పార్టీలో చేరారు. మహేశ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గల ప్రజలకు సమాన్యాయం చేసి దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అట్టడు ప్రజలకు అందేల చూస్తున్నారని తెలిపారు.ఎక్కడ ఎన్నికలు జరిగిన బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్త చేశారు. పార్టీలో చేరిన వారికి తగిన న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్,వేదాంత, పోల్కం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి : ఎంపీడీవో బాలశంకర్




మంచాల, మేజర్ న్యూస్ ( నవంబర్ 27) : స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఎంపీడీవో బాలశంకర్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాపంచాయతీ ఎన్నికల కోడ్ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ నియమావళి నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పలు విషయాలను వివరించారు. మండలంలో డిసెంబర్ 17న నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలకు 9 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,ఆరుట్ల, 2, చెన్నారెడ్డి గూడ, 3, చిత్తాపూర్,4, మంచాల, 5, జాపాల, 6, ఆగపల్లి, 7, రంగాపూర్, 8, బోడకొండ, 9, లోయపల్లి

మండలంలో మొత్తం 39,920 ఓటర్లు ఉన్నారని తెలిపారు. 216 పోలింగ్ బూత్‌లు గుర్తించామన్నారు. డిసెంబర్ 3 నుండి 5 వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరు తమ ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో ఉమారాణి, సూపరింటెండ్ ఎండీ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 27): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. మండలంలోని 22 గ్రామ పంచాయితీలకు సంబంధించి, 6 క్లస్టర్లుగా విభజించారు. కొందుర్గు, ముట్పూర్, మహాదేవ్‌పూర్, శ్రీరంగాపూర్, తంగళ్లపల్లి, వెంకిర్యాల గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో మొదటి రోజు నామినేషన్లను పోలింగ్ అధికారులు స్వీకరించారు. ఉమ్మెంత్యాల గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, కొందుర్గు గ్రామానికి సంబంధించి వార్డు సభ్యులకు 6 నామినేషన్లు, లాలాపేట్ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, చిన్నఎల్కిచర్ల గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, తంగళ్లపల్లి గ్రామానికి సంబంధించి వార్డు సభ్యులకు 5 నామినేషన్లు, విశ్వనాథ్‌పూర్ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, వార్డు సభ్యునికి 1 నామినేషన్, గంగన్నగూడ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, వార్డు సభ్యులకు 4 నామినేషన్లు, ముట్పూర్ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 2 నామినేషన్లు, వార్డు సభ్యులకు 1 నామినేషన్, రేగడి చిల్కమర్రి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 2 నామినేషన్లు, వార్డు సభ్యులకు 1 నామినేషన్, టేకులపల్లి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, వార్డు సభ్యునికి 1 నామినేషన్, భైరంపల్లి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, పులుసుమామిడి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 2నామినేషన్లు, మహాదేవ్‌పూర్ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, ఉత్తరాస్‌పల్లి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్ మొత్తం సర్పంచ్‌కు 15 నామినేషన్లు, వార్డు సభ్యులకు 19 నామినేషన్లు అందాయని అధికారులు తెలిపారు.

# నందిగామ మండలంలో సర్పంచ్‌లకు 16, వార్డుసభ్యులకు 10 నామినేషన్లు

## నామినేషన్ల దాఖలు వివరాలు వెల్లడించిన సహాయ ఎన్నికల అధికారిణి సుమతి

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): నందిగామ మండలంలోని 19 గ్రామపంచాయతిల పరిధిలో సర్పంచ్, వార్డుసభ్యుల పదవులకు నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సహాయ ఎన్నికల అధికారిణి సుమతి తెలిపారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా నామినేషన్ల స్వీకరణకు 5 క్లస్టర్లు ఏర్పాటుచేయగా మొదటి క్లస్టర్‌లో 40 వార్డులు, 4 సర్పంచ్ స్థానాలకు సంబంధించి తొలిరోజు నందిగామలో ఒకరు, నర్సప్పగూడలో ఇద్దరు, అప్పారెడ్డిగూడలో ఇద్దరు మొత్తంగా 5మంది సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయగా నందిగామలో ఒకరు, అప్పారెడ్డిగూడలో ఇద్దరు మొత్తంగా ముగ్గురు వార్డుసభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారిణి తెలిపారు. అదేవిధంగా రెండో క్లస్టర్ పరిధిలో 28 వార్డులు, 3 సర్పంచ్ స్థానాలకు గాను రంగాపూర్‌లో ఒకరు, చాకలిదానిగుట్టతాండలో ముగ్గురు మొత్తంగా నలుగురు సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయగా రంగాపూర్‌లో ఒకరు, చాకలిదానిగుట్టతాండలో ముగ్గురు మేకగూడలో ఇద్దరు మొత్తంగా 6మంది వార్డుసభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా మూడవ క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్, 34 వార్డుల స్థానాలకు గాను వెంకమ్మగూడలో సర్పంచ్ పదవికి ఒక్క నామినేషన్ దాఖలైనట్లు, నాలుగవ క్లస్టర్ పరిధిలో 3 సర్పంచ్,




26 వార్డుసభ్యుల స్థానాలకు గాను మామిడిపల్లిలో సర్పంచ్ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారిణి సుమతి తెలిపారు. అదేవిధంగా 5వ క్లస్టర్ పరిధిలో 42 వార్డులు, 5 సర్పంచ్ స్థానాలకు గాను చేగూర్‌లో ఒక్కరు, బండోనిగూడలో ఇద్దరు, తాళ్ళగూడలో ఒక్కరు మొత్తంగా 5మంది సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయగా కన్హాలో ఒక్క వార్డుసభ్యుల స్థానానికి నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వివరించారు. మండల వ్యాప్తంగా 5 క్లస్టర్ల పరిధిలో తొలిరోజు 16మంది సర్పంచ్ స్థానాలకు, 10మంది వార్డుసభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారిణి సుమతి వెల్లడించారు.

# ఎంపీని కలిసిన చేవెళ్ల బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ఃఇటీవల గుండె శాస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గురువారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ,బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం త్వరగా కోలుకుని ప్రజాసమస్యలపై ప్రశ్నించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఎంపీని కలిసిన వారిలో బీజేపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, జయశంకర్‌గౌడ్, కృష్ణారెడ్డి, పాగ వెంకటేశ్, పత్తి సత్యనారాయణ, కృష్ణ, చీర శ్రీనివాస్, ఆశోక్, గణేష్, భీంరెడ్డి, రఘు, జయసింహారెడ్డి, అల్లాడ అభిషేక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్ఎస్ఐ లుగా పదోన్నతికి ఎంపిక పరీక్ష

## ● పర్యవేక్షించిన జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా



**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27)**: ఉదయం, మల్టీ జోన్-2 పరిధిలో ఎఆర్ ఎస్ఐ (ఎఆర్) లకు ఆర్ఎస్ఐ (ఎఆర్) లుగా పదోన్నతి కల్పించేందుకు ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంటల్ క్వాలిఫైయింగ్ పరీక్షల శారీరక సామర్థ్య(పిటి) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణ తీరును, అభ్యర్థుల భాగస్వామ్యాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... పరీక్షల నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత చాలా ముఖ్యమని అన్నారు. అభ్యర్థులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గురించి తెలిపినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా, మెడిటేషన్, వ్యాయామాలు అలవాటు చేసుకొని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని కోరారు. ఈ డిపార్ట్‌మెంటల్ టెస్ట్ అనేది కేవలం ఉద్యోగంలో ఒక మెట్టు మాత్రమే కాదు మీ సామర్థ్యాన్ని, జ్ఞానాన్ని పెంచుకోవడానికి దొరికిన ఒక అద్భుతమైన అవకాశమని అన్నారు. దీని ద్వారా మీరు పదోన్నతి పొంది, మరింత బాధ్యతాయుతమైన విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని కోరుకుంటున్నాను. ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు మీ నూతన బాధ్యతలు ఉపయోగపడాలని ఆమె తెలిపారు. యాద్రి జోన్ నుండి 10మంది, చార్మినార్ జోన్ నుండి16మంది, జోగుళాంబ జోన్ నుండి ఇద్దరు, ఎస్ఎఆర్ సిపిఎల్ నుండి 5మంది మొత్తం మల్టీ జోన్- 2 నుండి 33 మంది ఇట్టి పరీక్షలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీఎస్పీ వీరేష్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# "దీక్షా దివస్"ను విజవంతం చేయండి...

## ● తెలంగాణ ప్రజల పోరాట గాథ ● దీక్షా దివస్ కేవలం పార్టీ కార్యక్రమం కాదు... ● పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ● పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ పోస్టర్ ఆవిష్కరణ



దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్27 ):** ఈ నెల 29వ తేదీన జరగనున్న "దీక్షా దివస్" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఏడపల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న నాయకుడు మహానేత కేసీఆర్ చేసిన గొప్ప పోరాటం. వేలాది మంది




విద్యార్థులు, యువత చేసిన త్యాగాలు, ఉద్యమ నాయకత్వం చూపిన దీక్షలు. నిరాహార దీక్షలు, చారిత్రక ఘటనలను ప్రజలకు మరోసారి గుర్తుచే యడం జరుగుతున్నదని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపాలకు పాలాభిషేకం, వృద్ధాశ్రాయాలలో పండ్లు పంపిణీ చేయడం, తెలంగాణ ఉద్యమ చరిత్ర యొక్క ఛాయ చిత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి. కొల్తూరు మహేష్. లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, 14డివిజన్ అధ్యక్షుడు జావిద్ ఖాన్. మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు. కిరణ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్, జోగి రెడ్డి.శంకర్ గౌడ్ శ్రీరాములు గౌడ్ ప్రసాద్ అక్షత్, యాదవ్ మల్ల వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్ రాధాకృష్ణన్ రావు. జగన్ రెడ్డి.నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి. బుల్లెట్ శంకర్, శ్రీను. అశోక్ రెడ్డి.సోమేష్ గౌడ్, లింగారెడ్డి, అమర్ పటేల్, కృష్ణమూర్తి, అంజయ్య, నాగిరెడ్డి. లక్ష్మీనారాయణ. శివరాజ్. అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్. కైసర్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశు సంరక్షణ గురించి అవగాహన కల్పించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27)**: నవజాత శిశు సంరక్షణ గురించి అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి అన్నారు. బుధవారం జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి పర్యవేక్షక సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

ముఖ్యంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల వయసు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ నిర్వహించి వారికి ఉండే జీవనశైలి వ్యాధులను గుర్తించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో వైద్యాధికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పుడు మలేరియా, క్షయ, కుష్టు వంటి వ్యాధులను గుర్తించడం గురించి ఆశాలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులలో రక్తహీనత నివారణకు తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రసవానంతరం ప్రతి బాలింత మహిళకు ఫాల్లోప్ సేవలు అందించాలని తెలిపారు. నవజాత శిశు సంరక్షణ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సిజేరియన్ ప్రసవాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్క రించుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎం ఎచ్ఓలు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రోగ్రామ్ అధికారిని డాక్టర్ పవిత్ర, డాక్టర్ నిరోషా డిప్యూటీ డెమో శ్రీనివాసులు, మహేష్ కుమార్, డెమో శ్రీనివాసులు, అమీర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్షేత్రస్థాయి పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# టీఈ పోల్ యాప్‌లో పోలింగ్ సమాచారం

## ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27)**: టిఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన సమాచారాన్ని పొందవచ్చున ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఓటర్ యొక్క ఓటర్ స్లిప్‌ను పొందవచ్చునని ఆయన తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదును కూడా యాప్ ద్వారా తెలియచేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# ఊటుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

## ● ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేపట్టిన విద్యార్థులు
## ● కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి వెంకట్



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 27)**: వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఊటుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యాబోధన చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి వెంకట్ పాల్గొని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్‌గా గౌతం, విద్యాధికారిగా గౌరీ ,మండల విద్యాధికారిగా మానస, ప్రధానాచార్యులుగా అఖిల్‌లు విధులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానా చార్యులు ఎల్లయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, ఉపాధ్యాయులు చంద్ర కళ, మనోహర, లక్ష్మీబాయి, నాగజ్యోతి, మంజుల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ప్రారంభమైన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ



**బొంరాస్ పేట్, దుద్యాల్, మేజర్ న్యూస్ (గురువారం 27) :**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి సజావుగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. అందులో భాగంగా మండల పరిధిలో 35 గ్రామ పంచాయతీలు, 292 వార్డు మెంబర్లు ఉండగా ఇందులో ఏడు గ్రామ పంచాయతీలకు నామినేషన్లు, వచ్చాయి ఒకటి వార్డ్ మెంబర్ దాఖలు చేశారని మండల రిటర్నింగ్ అధికారి వెంకన్న గౌడ్ తెలియజేశారు, అలాగే దుద్యాల్ మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో 10 గ్రామ పంచాయతీలకు, ఒక వార్డు మెంబర్‌కు నామినేషన్లు దాఖలు అయినట్లు మండల రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇంకా ఖరారు కాకపోవడంతో నామినేషన్ల ప్రక్రియ కాస్త ఆలస్యంగా కొనసాగుతుంది, ఈ ప్రక్రియ రేపటితో అన్ని పార్టీలు పూర్తి చేస్తే రేపు, ఎల్లుండి నామినేషన్ల ప్రక్రియ మరింత జోరు అందుకుంటుంది.

# చేగూర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన శంషాబాద్ డిసిపి

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): నందిగామ మండలం చేగూర్ నామినేషన్ కేంద్రాన్ని గురువారం శంషాబాద్ డిసిపి రాజేష్ సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్లు దాఖలుకు వసతుల కల్పన, భద్రతా ఏర్పాట్ల గురించి ఏసిపి శ్రీకాంత్‌గౌడ్, సి.ఐ ప్రసాద్‌లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిసిపి సూచించారు. అదేవిధంగా నామినేషన్ కేంద్రంలోని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసిపి సందర్శన సమయంలో నామినేషన్ కేంద్రం వద్ద స్థానిక నాయకులు మంకాల శ్రీశైలం, ధరూరు సతీష్ పటేల్ తదితరులు ఉన్నారు.



# పల్లుగుతాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధే లక్ష్యం

- ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే జి.పి పరిధిలోని శివారు తాండాలకు బిటి రోడ్ల నిర్మాణం పూర్తికి, ప్రజాసమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తా
- మేజర్‌న్యూస్‌తో పల్లుగుతాండ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలువనున్న జఠావత్ శారదలాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేదల అభ్యున్నతిని కాంక్షించి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నదని మాడ్గుల మండలం పల్లుగుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ మహిళా కాంగ్రెస్ నాయకురాలు జఠావత్ శారదలాలునాయక్ తెలిపారు. పల్లుగుతాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధిని కాంక్షించి డిసెంబర్ 17న జరుగనున్న గ్రామ పంచాయతి ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, గ్రామపంచాయతి ప్రజల అండదండలతో తాను సర్పంచ్ అభ్యర్థినిగా బరిలో ఉంటున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు గురువారం తన భర్త మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్‌తో కలిసి ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలంతా తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందిపడుతున్న పడమటితాండ, జంగ ˊవాల్య తాండలకు ఎమ్మెల్యే, ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌ల సహకారంతో బిటిరోడ్డు నిర్మాణం పూర్తి చేయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని జఠావత్ శారద వివరించారు. ఈ ఎన్నికల్లో పల్లుగుతాండ గ్రామపంచాయతి అభివృద్ధిని కాంక్షించి ప్రజలంతా తనను సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ఃరైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలని నిపుణులు హేమాద్రి, తులసి అన్నారు. గురువారం నారాయణదాస్‌గూడ గ్రామంలోని రైతులకు వెల్స్పున్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించి వ్యవసాయం సాగుచేస్తే నేల ఆరోగ్యం, పెరుగుదల తేగుళ్ల నిర్వహణలో, సేంద్రియ ధృవీకరణ విధానం మార్కెటింగ్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, స్నేహపూర్వక పద్ధతులను అవలంభించడం వల్ల రైతులకు మంచి ఆదాయం, సుస్థిరమైన వ్యవసాయం సాధించవచ్చన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం వల్ల పర్యవరణ పరిరక్షణ, దిగబడుల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తుల నాణ్యత పెరిగి అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈసమావేశంలో రైతులు, వెల్స్పున్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరువులు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలి

## రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి

కందుకూరు, మేజర్ .న్యూస్ (నవంబర్ 27): రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం,శేరి లింగంపల్లి ,రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అనేక చెరువులు కబ్జా అయ్యాయ వాటిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అప్పటి పాండురంగారెడ్డి తెలిపారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... నియోజకవర్గాల పరిధిలోని చెరువులలో పంక్షన్ హల్ భారీ భవంతులు, విల్లాలు,వాణిజ్య సంస్థలు నిర్మించి సొమ్ము చేసుకున్నారు.. ఇప్పటికీ ఈ నియోజకవర్గం పరిధిలో చెరువులు ఆక్రమణలకు గురవుతున్నట్టుగా "జాగృతి జనంబాట" యాత్ర సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత దృష్టికి తీసుకువచ్చారని అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని సర్దార్ నగర్, మంఖాల్ గ్రామాల మధ్య గల తుమ్మల చెరువు నామరూపాలు లేకుండా పోయిందని,ఎనిమిది ఎకరాల ఇట్టి చెరువును కొందరు వ్యక్తులు ఆక్రమించి విల్లాలు నిర్మించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.

మీర్ పేట్, బడంగ్ పేట్ కార్పొరేషన్ ల పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు 38 ఎకరాల్లో విస్తరించి ఉండగా అందులో 20 ఎకరాలు కబ్జా అయ్యాయి. మంత్రాల చెరువు విస్తీర్ణం 35 ఎకరాలు కాగా 10 ఎకరాలకు పైగా కబ్జా అయ్యింది. 25 ఎకరాల విస్తీర్ణం లో ఉండాల్సిన తాళ్ల చెరువు వందశాతం కబ్జా అయ్యిందని స్థానికులు తెలిపారు. మీర్ పేట్ చెరువు విస్తీర్ణం 40 ఎకరాలు కాగా అందులో 10 ఎకరాల భూమి కబ్జా అయ్యిందన్నారు.

అల్మాస్ గూడ కోమటికుంట చెరువు విస్తీర్ణం 40 ఎకరాల వరకు ఉండగా అందులో కేవలం 8 ఎకరాలు మాత్రమే మిగిలిందని,10 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన ఎర్రకుంట చెరువులో 4 ఎకరాలు మాత్రమే మిజిలా యన్నారు. అక్కడి పోచమ్మకుంట సైతం దాదాపు కబ్జా అయ్యిందని, బాలాపూర్ మండలం మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలు గూడా గ్రామం సంద చెరువు సర్వేనెంబర్ 155/1,155/2



భూ విస్తీర్ణం 32 ఎకరాల 5 గుంటలు. 155/1 సర్వే నెంబర్ లో కార్పొరేటర్ బంధువులు ఒక ఎకరాకు సంబంధించి దొంగ ప్రొసీడింగ్ సృష్టించి తహసీల్దార్ ప్రోద్భలంతో పట్టా పాసు బుక్కులు పొందడం జరిగిందని ఆయన తెలిపారు. 155/2 సర్వేనెంబర్ లో భూమి చెరువు సికం పట్టాలో ఉందని ఒక కన్వెన్షన్ హాల్ సర్వేనెంబర్ 96, 97, 98, 99 శిఖం పట్టాలో మూడు ఎకరాలను కబ్జా చేశారన్నారు. ఫంక్షన్ హాల్ మూడు ఎకరాలు పార్కింగ్ కోసం మూడు ఎకురాలు ఈ భూమిని వాడుకుంటున్నారని తెలిపారు. హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు ఇకపై కబ్జాల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు కబ్జా చేసిన చెరువుల్లోని వెంచర్లలో ప్లాట్లు, ప్లాట్లు, విల్లాలు కొనుగోలు చేసి సామాన్య ప్రజలు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని హైడ్రా కమీషనర్, అధికారులకు వినతిపత్రం అందిస్తూ కోరినట్లు కప్పాటి తెలిపారు. .

# అధనపు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ఃచేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డుకు సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. గురువారం ఊరెళ్ల గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య, వికారాబాద్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలు, కళాశాలలు ముగిసే సమయానికి చేవెళ్ల నుంచి ఊరెళ్లకు తిరుగు ప్రయాణానికి బస్సు సౌకర్యం లేన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులను కోరగా అయన స్పందిస్తూ సాయంత్రంవేళలల్లో ఆదనపు బస్సు సర్వీసులు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, గ్రామస్తులు గాంధీ, రవి తదితరులు ఉన్నారు.

# ఉత్సాహంగా మొదటిరోజు నామినేషన్ల పర్వం

### పంచాయతీ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం జరిగింది



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మొదటి రోజు నామినేషన్ల పర్వం శంషాబాద్ మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీ లలో ఆశావాహుల ఉత్సాహంగా నామపత్రాల దాఖలు సందడి మొదలైంది. ఎన్నికల అధికారి వద్ద నామాంక పత్రాలను తీసుకుని వాటికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ వ్యాప్తంగా మొత్తం 21 గ్రామ పంచాయతీలకు గాను 1.నర్ఖూడ (నర్ఖూడ, కవ్వగూడ, చౌదరిగూడ) 2.సుల్తాన్ పల్లి (సుల్తానపల్లి, నానాజీపూర్, కాచారం) 3.రామాంజపూర్ (రామాంజపూర్, మల్కారం, బోటిగూడ) 4. పాల్మాకుల్ (పాల్మాకుల్, పిల్లోనిగుడా, జూకల్) 5. పెద్దతూప్ర (పెద్దతూప్ర, పెద్ద తూప్రతాండ, ముచ్చింతల్) 6. మదనపల్లి (మదనపల్లి, కొత్త తాండ, పాతాండ,) 7.పెద్దషాపూర్ (పెద్దషాపూర్, షాపూర్ తాండ, అల్లికోల్ తండా) 7 క్లస్టర్లుగా ఒక క్లస్టర్ కి మూడు గ్రామ పంచాయతీలకు ఒక ఎన్నికల అధికారి చొప్పున పర్యవేక్షించారు. శంషాబాద్



మండలం 21 గ్రామపంచాయతీలు 190 వార్డులకు గాను మొదటిరోజు మొత్తం 17 మంది సర్పంచులు 31వార్డు సభ్యులకు నామాంక పత్రాలను సమర్పించారు. ఇంకా రెండురోజుల సమయం ఉండడంతో ఇంకా భారీగా నామినేషన్ల పర్వం కొనసాగే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఈ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని కొందరు ఆశావాహులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీలకు జనరల్ కి ఎక్కువ ప్రాధాన్యత కల్పించి జనాభాలో 42 శాతం మంది ఉన్న బీసీలకు తీవ్రంగా నష్టం చేశారన్నారు.

# దివ్యాంగులకు క్రీడా పోటీలు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదీనా సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు వివిధ క్రీడల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి శ్రీలత తెలిపారు. ఉదయం 9 గంలకు నిర్వహిస్తున్న ఈ పోటీలకు శారీరక, అంధ, బధిర, మానసిక దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూనియర్స్ (10-18 సంవత్సరాలు), సీనియర్స్ (18-54 సంవత్సరాలు) హాజరు కావచ్చన్నారు. పోటీల్లో పాల్గొనే దివ్యాంగులు తమ పుట్టిన తేదికి సంబంధించిన ధ్రువ పత్రం, స్టడీ, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను అందజేయాలనారు. మరిన్నీ వివరాలకోసం 7093180748 సంప్రదించాలని ఆమె కోరారు.

# సేవకు దక్కిన ప్రతిఫలం...!

● డాక్టరేట్ పట్టా అందుకున్న బొప్పిడి జైపాల్ రెడ్డి ● విద్యారంగంతో పాటు సామాజిక సేవారంగంలో జైపాల్ రెడ్డి కి ప్రత్యేక గుర్తింపు ● ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ● డాక్టరేట్ పట్టా అందజేసిన న్యూ ఇంటర్నేషనల్ హెూప్ థియో లాజికల్ యూనివర్సిటీ



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):** విద్యారంగంతో పాటు సేవారంగంలో చేసిన కృషికి ప్రతిఫలం దక్కింది. అతి చిన్న వయసులోనే విద్యారంగంలో అడుగుపెట్టిన చెంగిచెర్లకు చెందిన బొప్పిడి జైపాల్ రెడ్డి సామాజిక సేవా రంగంలో కూడా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలోనే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్లకు చెందిన బిఎంఆర్ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత బొప్పిడి జైపాల్ రెడ్డి చేసిన విశిష్ట సేవలకు గాను న్యూ ఇంటర్నేషనల్ హెూప్ థియో లాజికల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. హైదరాబాద్ నగరంలోని త్యాగరాయగాన సభలో గ్రాడ్యుయేషన్ అవార్డ్స్ ఫంక్షన్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ వి. సంజీవరావు, న్యూ ఇంటర్నేషనల్ హెూప్ థియో లాజికల్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు డాక్టర్ డి పందు ప్రేమ్ కుమార్, నేషనల్ డైరెక్టర్ డాక్టర్ డి. రాజ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ కె. జ్యోతి చేతుల మీదుగా జైపాల్ రెడ్డి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. బొప్పిడి జైపాల్ రెడ్డి తన 21వ ఏటనే విద్యారంగంలో అడుగు పెట్టిన జైపాల్ రెడ్డి నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజానికి అనేకమ oది ప్రతిభావంతులైన విద్యార్థులను అందించారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ఆయన చేపట్టే కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టూ, వారికి విద్య మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ప్రోత్సాహం అందిస్తూ ఎన్నో అవకాశాలను కల్పించడం ఆయన సేవా భావాన్ని ప్రతిబింబి ంచింది. ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా, ప్రతి పేద విద్యార్థికీ నాణ్యమైన విద్య అందాలనే సంకల్పంతో బిఎంఆర్ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌ను నడుపుతున్న జైపా ల్ రెడ్డి విద్యను సమాన హక్కుగా అందించాలన్న దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. డాక్టరేట్ పట్టా అందుకున్న బొప్పిడి జైపాల్ రెడ్డిని బిఎంఆర్ ఎస్ పాఠశాల అధ్యాపక బృందంతో పాటు పలువురు అభినందించారు.

# రేపటి రక్షణ నాయకుల్ని తీర్చిదిద్దేదే ఎన్‌సీసీ : సరత్ తుపారాని

● కీసర పల్లవిలో ఘనంగా ఎన్‌సీసీ రైజింగ్ డే వేడుకలు



**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 27):**

ఎన్‌సీసీ యువతలో దేశసేవ స్ఫూర్తిని రగిలించే బలమైన వ్యవస్థ అని, అదే రేపటి రక్షణ రంగ నాయకుల్ని తీర్చిదిద్దే ప్రధాన వేదిక అని లెఫ్టినెంట్ కర్నల్ సరత్ తుపారాని పేర్కొన్నారు. కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఎన్‌సీసీ రైజింగ్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... సేవాభావం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ వంటి లక్షణాలు విద్యార్థుల భవిష్యత్తు విజయాలకు బలమైన పునాది అని స్పష్టం చేశారు. ఎన్‌సీసీ శిక్షణ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని సమగ్రంగా మలుస్తుందని ఆయన తెలిపారు. కీసర మండలంలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం ఉదయం ఎన్‌సీసీ రైజింగ్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపడం, నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడం, రక్షణ రంగం పట్ల సరైన అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా యూనిఫామ్‌లో క్రమశిక్షణతో పరేడ్ చేసిన ఎన్‌సీసీ కేడెట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత చన్నప్రగడ అతిథులను ఆత్మీయంగా స్వాగతించి ప్రసంగించారు. ఏడాదంతా ఎన్‌సీసీ కేడెట్లు చూపిన చురుకుదనం, వివిధ సేవా కార్యక్రమాల్లో వారి పాత్రను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థుల్లో ధైర్యం, బాధ్యత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను మరింత దృఢంగా స్థిరపరుస్తోందని తెలిపారు.

డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ,.. యువతలో దేశ సమగ్రత, భద్రత, సామాజిక బాధ్యతలపై సరైన దృక్పథాన్ని కలిగించే గొప్ప వ్యవస్థ ఎన్‌సీసీ అని అన్నారు. విద్యార్థులు ఈ వేదిక ద్వారా ఉన్నత నైతిక విలువలను అలవర్చుకుని, దేశసేవా స్ఫూర్తిని జీవితాంతం కొనసాగించాలని సూచించారు. ఎన్‌సీసీ అనుభవం వారిని సమాజానికి ఆదర్శప్రాయ పౌరులుగా నిలబెడుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ కేడెట్లు గార్డ్ ఆఫ్ ఆనర్ ఇచ్చి సభికుల మన్ననలు పొందారు. అనంతరం ప్రదర్శించిన పరేడ్, శిక్షణ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహాన్ని నింపాయి. కేడెట్లు ప్రదర్శించిన సమన్వయం, ధైర్యం, క్రమశిక్షణకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు. వేడుకలను చివరగా జాతీయ గీతాలాపనతో గౌరవపూర్వకంగా ముగించారు. దేశభక్తి నినాదాలు, యూనిఫామ్ పరేడ్‌తో పాఠశాల ప్రాంగణం దేశసేవా స్ఫూర్తితో మారుమోగింది. విద్యార్థుల్లో రక్షణ రంగానికి అవసరమైన విలువలను నాటిన ఈ కార్యక్రమం, వారిని ఉన్నత లక్ష్యాల దిశగా నడిపించే స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.



# మైనారిటీలకు అవకాశం కల్పించాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 27):**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ నియోజకవర్గ పరిధిలో కేటాయించిన జనరల్ స్థానాల్లో అభ్యర్థులుగా పోటీ చేసేందుకు మైనారిటీలకు అవకాశం కల్పించాలని మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మైనారిటీలు వివిధ పార్టీలకు ప్రచారంలో ఓట్లు రాబట్టడంలో కష్టపడి పని చేస్తూ పార్టీ తరపున సేవా కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారన్నారు. పార్టీ ఎప్పటికైనా తమను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందనే నమ్మకంతో పార్టీల్లో పని చేస్తున్నారన్నారు. అటు నామినేటెడ్ పోస్టులకు కానీ ఏ పదవీ కూడా నేటి వరకు దక్కలేదన్నారు. స్థానిక ఎన్నికల్లో మైనారిటీలు పోటీలో ఉండేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా కష్టపడి పని చేస్తూ సీనియర్‌లుగా గుర్తింపు తెచ్చుకున్నా.. అధిష్టానం గుర్తించలేక పోతుందన్నారు. నామినేటేడ్ పోస్టులు కూడా కేటాయించకపోవడంతో మైనారిటీలు నిరుత్సాహంతో ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయం చేస్తూ పార్టీలకు చెందిన నాయకులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ జనరల్ రిజర్వేషన్‌లలో అగ్రకులస్తులకే సీట్లను కేటాయించడం జరుగుతుందని ఆరోపించారు. రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనారిటీలకు అవకాశం కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్

# రేపు అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం



దోమ మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః అయినాపూర్ గ్రామంలోని మధు సుదన్ రెడ్డి ఆధ్వర్యంలో దోమ మండల పరిధిలోని అయినపూర్ గ్రామంలోని నీటి పారుదల శాఖ మాజీ చేర్మెన్ మధు సూదన్ రెడ్డి నివాసం యందు అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం నేడు ఉదయం శుక్రవారం 11:00 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు
# యువ రైతు ఆత్మహత్య యత్నం

● ఏళ్లు గడుస్తున్న భూ సమస్య పరిష్కారం చేయడం లేదంటూ ఆవేదన




వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః కలెక్టర్ కార్యాలయం ముందు ఆత్మహత్యా యత్నం చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చోటుచేసుకుంది. కొడంగల్ నియోజకవర్గం చిట్లపల్లి గ్రామానికి చెందిన యువ రైతు శ్రీనివాస్ భూ సమస్య పరిష్కారం కోసం గత రెండు సంవత్సరాలుగా తిరుగుతున్నప్పటికీ సమస్య పరిష్కరించడం లేదని గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు మెయిన్ గెట్ దగ్గర తాడుతో ఉరి వేసుకుంటానని ఆత్మహత్య ప్రయత్నం చేశారు. ఏళ్లు గడుస్తున్న అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. దాంతో కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనను గుర్తించిన కలెక్టరేట్ పోలీసులు వెంటనే శ్రీనివాస్‌ను అడ్డుకొని కాపాడారు. తర్వాత అతనిని ప్రశాంతపరిచే ప్రయత్నం చేశారు.

తన భూ సమస్యఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాకపోవడంతోనే ఈ తీవ్ర నిర్ణయానికి వచ్చానని శ్రీనివాస్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఉన్నా కూడా మాకు న్యాయం జరగడం లేదు. సమస్యను పట్టించుకునే వారులేరు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రైతు సంఘాలు, స్థానికులు స్పందిస్తూ, అధికారులువెంటనే సమస్యను పరిశీలించి రైతుకు న్యాయం చేయాలనికోరుతున్నారు.

## ఎల్లంపేట కాంగ్రెస్ ఐక్యతకు ప్రతీక...
# నూతన డీసీసీ అధ్యక్షుడికి ఘన సన్మానం



**మేడ్చల్,మేజర్ న్యూస్ (నవంబర్, 27):**

ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నేతలు పూలబొకే అందించి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతమే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులంతా ఐక్యతతో ముందుకు సాగాలని విఘ్నేశ్వర్ రెడ్డి సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ తప్పక గుర్తించి ప్రోత్సహిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో మరింత చేరువ కావాలని నేతలు ఆకాంక్షించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతామని స్పష్టం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన జిల్లాధ్యక్షుడికి పూర్తి మద్దతుగా నిలుస్తామని, పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని నేతలు వెల్లడించారు.



డిపిఆర్ఓతో మాట్లాడుతున్న కలెక్టర్

## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః**
వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషా గార్లతో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింద ని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్‌ను పరిశీలించారు.జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ...

టివిలో వివిధ ఛానల్స్‌తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు. ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇడిఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బొంరాస్ పేట్ మండలంలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా యంత్రాంగం

● గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి ● వికారాబాద్ జిల్లా సాధారణ పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష అధికారులకు సూచన



**బొంరాస్ పేట్, దుద్యాల్, మేజర్ న్యూస్ :**
గురువారం మండలంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష, వ్యయ పరిశీలకులు మనోహర్ రాజులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధతో కలిసి నామినేషన్లకు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. బొంరాస్ పేట్ రైతు వేదికలో, బొమ్మరాస్ పేట్, దుప్పిచర్ల, మహంతిపూర్, జానకంపల్లి గ్రామపంచాయతీలకు, అదేవిధంగా తుంకిమెట్ల రైతు వేదికలో తుంకిమెట్ల, బొట్లవాని తండా, నాగిరెడ్డి పల్లి గ్రామ పంచాతీలకు సంబంధించిన నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష మాట్లాడుతూ,గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు.

వ్యయ పరిశీలకులు మనోహర్ రాజు మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించని ఎడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి, ఎంపిడిఓ వెంకన్న గౌడ్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల గ్రామపంచాయతికి "శివగామి" అయ్యేదెవరో..!

● జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు కలిగిన మాడ్గులలో సర్పంచ్‌గిరికై ప్రధాన రాజకీయపార్టీల వ్యూహప్రతి వ్యూహాలు ● సర్పంచ్ బరిలో పోటీ తగ్గించేందుకు ఆశావాహులతో ఆయా పార్టీల నేతల సమావేశాలు ● పోటాపోటీగా జరుగనున్న సాధారణ ఎన్నికల్లో మాడ్గుల సర్పంచ్ కుర్చీ ఏ మహిళకు దక్కనుందో అంటున్న స్థానికులు



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27):**
కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి స్వగ్రామం, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అత్తవారి గ్రామం కావడంతో మాడ్గుల మండల కేంద్రానికి జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సంతరించుకున్నది. 14 వార్డులు కలిగిన ఈ గ్రామపంచాయతిలో 2011 జనాభా లెక్కల ప్రకారం 5058 జనాభా 4093 మంది ఓటర్లుండగా వారిలో 2037 మంది పురుష ఓటర్లు, 2056 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. డిసెంబర్ 17న జరిగే సాధారణ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ స్థానం బీసి మహిళకు రిజర్వ్ కావడంతో ఎలాగైనా సర్పంచ్ గిరి కైవసం చేసుకునేందుకు ఇప్పటికే అధికార కాంగ్రెస్, విపక్ష బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన ఆశావాహులు ఆయా పార్టీల మద్ధతుతో బరిలో నిలిచేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసుకుంటున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధికార కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత, గౌని అరవింద్ గౌడ్‌లతో కలిపి సుమారు 9మంది వివిధ సామాజిక వర్గాల ఆశావాహులు తన కుటుంబీకులకు సర్పంచ్ పదవికి అవకాశం కల్పించాలని గురువారం పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆ పార్టీ అగ్రనేతల వద్ద విన్నపించుకున్నట్లు సమాచారం. అదేవిధంగా బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, మాడ్గుల విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్య గౌడ్ తన చిన్న కుమార్తె ఈరమల్ల మౌనికను సర్పంచ్ బరిలో నిలిపేందుకు స్థానికంగా బిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఈ గ్రామ పంచాయతిలో 14 వార్డులు ఉండగా రిజర్వేషన్ మూలంగా సర్పంచ్ పదవికి పోటీచేయలేని కొందరు నాయకులు వా ర ్డ స భ ్య లు గా గెలుపొంది ఉపసర్పంచ్ ˇ ఎ ద ˇ వి ని ద క్కించు కోవ డానికి ( ˇప య ˇ ు తా ్న లు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నియోజకవర్గ రాజకీయాల్లో విభిన్న తీర్పులకు కేంద్రబిందువైన మాడ్గుల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతిలో బాహుబలి సినిమాలో మాహిష్మతి రాజ్యానికి అధినేత శివగామిలాగా సర్పంచ్ పదవిని కైవసం చేసుకునే ఛాన్స్ ఏ మహిళకు దక్కుతుందో వేచి చూడాల్సిందేనని స్థానికులు పేర్కొంటున్నారు.



## వచ్చె నెల 3 నుండి నామినేషన్ల ప్రక్రియ

● కందుకూరు 35 గ్రామ పంచాయతీలు 312 వార్డులకు 10 క్లస్టర్లుగా ఏర్పాటు




**కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్27):**
రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు కందుకూరు మండలంలో మూడవ విడతలో జరుగుతాయని షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల మూడు నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీవో బి.సరిత తెలిపారు.

:- నామినేషన్లు 3 డిసెంబర్ 2025 ఉదయం 10:30 గంటల నుడి 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం

:-6 డిసెంబర్ 2025 రోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు పరిశీలన, చెల్లు బాటు అయిన అభ్యర్థుల జాబితా ప్రచురణ.

:-7వ తేదిన ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు అప్పీళ్ళ స్వీకరణ.

:- 8వ తేది ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు అప్పీళ్ల పరిష్కారం

:-9వ తేదిన అభ్యర్థిత్వం ఉపసంహరణకు మధ్యాహ్నం 3 గంటల లోపు, అదేరోజు మధ్యాహ్న 3 గంటల తర్వాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ.

:- పోటీ చేయు అభ్యర్థులు తమ నామనేషన్ పత్రాలతో పాటు1) ఆధార్ కార్డు,ఎస్సీ,ఎస్టీ,బీసీలకు కుల దృవీకరణ పత్రం లేదా నామినేషన్ పత్రాలలోపార్ట్ 3లో గెజిటడ్ అధికారిచే సంతకం, కొత్త బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ ఇవ్వవల్సి ఉటుందని పేర్కొన్నారు.

### 35 గ్రామ పంచాయతీలు 312 వార్డులకు 10 క్లస్టర్‌లు ఏర్పాటు

మూడవ తేది నుండి ప్రారంభం కానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి కందుకూరు 35 గ్రామ పంచాయతీలను 10 క్లస్టర్‌లు విభజించారు.

**1: కందుకూరు: కందుకూరు, కొత్తగూడ, దెబ్బడగూడ.**

2: లేమూరు : లేమూరు, అగర్‌మియాగూడ,సరస్వతిగూడ, తిమ్మాపూర్.

**3: గూడూరు : గూడూరు,అన్నోజిగూడ,కొత్తూర్.**

4: ముచ్చర్ల : ముచ్చర్ల, సాయిరెడ్డి గూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లి తండ.

**5: నేదునూరు: నేదునూరు.బాచుపల్లి, జైత్వారం.**

6: పులిమామిడి: పులిమామిడి, దావూద్‌గూడ తండ, పెద్దమ్మతండ.

**7: చిప్పలపల్లి :చిప్పలపల్లి, మురళినగర్,ధన్నారం.**

8: రాచులూరు:రాచులూరు,బేగంపేట్,బైరాగిగూడ, కటికపల్లి

**9: వ౼ాధాపూర్:మాధాపూర్,కొలనుగూడ, జబ్బార్‌గూడ,గుమ్మడవెల్లి.**

10: మీర్‌ఖాన్‌పేట్ :- మీర్‌ఖాన్‌పేట్, బేరికంచ, సార్లరావుపల్లి, ఆకుల మైలారం గ్రామ పంచాతీలలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతందని ఎంపీడీవో పేర్కొన్నారు.

## వాలంటీర్లకు సర్టిఫికెట్లను అందజేసిన సి.ఏ.ఆర్.హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పురానీహవేలీలోగల సాత నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సౌత్ జోన్ డి.సి.పి.తోకల్సి సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి ప్రత్యేకంగా శిక్షణ పూర్తి చేసుకున్న 4340 మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ప్రజా రక్షణే లక్ష్యంగా దేశ రక్షణలో పౌరుల భాగస్వామ్యం,విపత్తులను ఎదుర్కొనేందుకు వీలుగా 1977 నుంచి పురానీహవేలీలోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పౌర రక్షణ శిక్షణా సంస్థ (సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) పనిచేస్తోంది. విదేశీ దురాక్రమణలు,ప్రస్తుత సరిహద్దు పరిస్థితులు,ప్రకృతి వైపరీత్యాలు,ఉగ్రవాద బెదిరింపుల నేపథ్యంలో పౌర రక్షణపై ప్రజలకు విస్తృత స్థాయిలో శిక్షణ ఇవ్వడం అత్యవసరమని సంస్థ భావిస్తోంది. ఈ సంస్థ 1968లో స్థాపించబడిందని, తెలంగాణ,పొరుగు రాష్ట్రాలనుంచి 18నుంచి 45 సంవత్సరాల వయస్సు,కనీసం 10వ తరగతి విద్యార్హత కలిగిన వాలంటీర్లకు శిక్షణ ఇస్తుంది. 5 రోజులపాటు జరిగే ఈ ప్రాథమిక శిక్షణలో అగ్నిమాపకం,అత్యవసర రెస్క్యూ,ప్రథమ చికిత్స,ఎయిర్ రైడ్స్,పేలుడు పదార్థాలు, నైతిక విలువలువంటి అంశాలపై నిపుణులు తగిన శిక్షణ ఇస్తారు. సిటీ సెక్యూరిటీ వింగ్‌కి చెందిన బాంబ్ స్క్వాడ్,డి.సి.పి.హెడ్‌క్వార్టర్స్ నియంత్రణలోని ప్రభుత్వ పోలీస్ డాక్టర్,అగ్నిమాపక శాఖాధికారులు శిక్షణను అందిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల నేపథ్యంలో ముచ్చర్ల గేట్ వద్ద పోలీస్ చెక్‌పోస్ట్

▶▶ ముచ్చర్ల గేట్ వద్ద జాతీయ రహదారిపై సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ ▶▶ ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

▶▶ ప్రయాణాల సమయంలో ఒక్కో వ్యక్తి రూ.50వేల కంటే అధనంగా కలిగి సరైన ఆధారాలు చూపనిపక్షంలో అట్టి నగదును సీజ్‌చేసి కేసులు నమోదు చేస్తాం : సి.ఐ గంగాధర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): సాధారణ ఎన్నికల నేపథ్యంలో కడ్తాల్ – కందుకూరు మండలాల సరిహద్దు ప్రాంతమైన ముచ్చర్లగేట్ వద్ద శ్రీశైలం–హైద్రాబాద్ జాతీయ రహదారిపై కడ్తాల్ సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసుచెక్‌పోస్ట్ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎస్.ఐ వరప్రసాద్, పోలీసు సిబ్బందితో కలిసి సి.ఐ గంగాధర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు శాంతి, క్రమశిక్షణను పాటించాలని కోరారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ గందరగోళ పరిస్థితులు సృష్టించే ప్రయత్నం చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మధ్యంను అనధికారికంగా కలిగివున్నా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను అమ్మేవారు, సేవించేవారిపైన కూడ పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు స్థానికంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్నా అలాంటి వారిగురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సి.ఐ పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ సమయంలో 50వేల రూపాయల కంటే ఎక్కువ నగదు తీసుకువెళుతున్న వారు సరైన ఆధారాలు చూపించాల్సి ఉంటుందని, ఒకవేళ ఆధారాలు చూపించలేకపోతే అట్టి నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తామని సి.ఐ గంగాధర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామానికి చెందిన సిద్దమోని కృష్ణయ్యగౌడ్, అలివేలు దంపతుల కుమారుడు, ఎల్‌ఐసి వెంకటయ్యగౌడ్ మేనల్లుడు సిద్దమోని శివరాజ్‌గౌడ్ నిశ్చితార్థం కావేరితో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షులు కాస సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు సిద్దమోని శివప్రసాద్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అప్పారెడ్డిపల్లి, దొడ్లపహాడ్ , వివిధ గ్రామాల నాయకులు విఠల్‌రెడ్డి, కాస వెంకటయ్య, గునిగంటి నర్సింహ్మా, దేరంగుల శివ, ఉడుతల సత్యం, పల్లేటి శ్రీకాంత్, గునిగంటి మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కి బైబై.. బిఆర్‌ఎస్‌కు జై ...

## కండువా కప్పుకున్న నాయకులు



బొంరాస్‌పేట్,దుద్యాల్,
మేజర్‌న్యూస్(గురువారం 27)
సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం బొంరాస్ పేట్ లో ఆశావాహులకు టికెట్ బంగపాటుతో అసహనముతో కాంగ్రెస్ పార్టీని వీడి మరో పార్టీకి జై కొడుతున్న నాయకులు. కాంగ్రెస్ కు బాయ్ బాయ్ అంటూ బి ఆర్ ఎస్ పార్టీకి జై కొట్టి పార్టీ కండువా కప్పుకున్న నాయకులు. మండల కేంద్రానికి చెందిన బొల్లి అనంత్ రెడ్డి, గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ వీడి బి ఆర్ఎస్ పార్టీకి జై కొట్టి పార్టీ కండువా కప్పుకున్నడు. బొంరాస్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా గత కొన్నాళ్లుగా పార్టీలో కొనసాగుతూ వస్తున్నాడు. గత కొన్నాలుగా సర్పంచి గత కొన్నాలుగా,ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి స్థానిక గ్రామ సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలవాలని ఆశించాడు. కానీ కాంగ్రెస్ పార్టీలో తనకు స్థానం లేకుండా, సర్పంచ్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వకుండా కుట్రలు పన్నుతున్నారని దీనిని గమనించి,తనకు సర్పంచి అభ్యర్థి దక్కదని గమనించి గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో కలిశారు. ఆయనతో పాటుతో పాటు ఎన్కేపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి, లను మాజీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత్ రెడ్డి పార్టీలోకి రావడంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఈసారి బొంరాస్ పేట్ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉంటూ మూకుమ్మడిగా పనిచేస్తూ స్థానిక సంస్థల్లో సర్పంచ్ అభ్యర్థులను మెజార్టీ స్థానాలను దక్కించుకోవాలని ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రావణ్ గౌడ్, కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, ఖాజా మొయినాదిన్, రామకృష్ణ యాదవ్,మహేందర్, అనంత గౌడ్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## వంశీ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి. రాధారాణి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : ఇటీవల ఆరోగ్యంతో పరమపదించిన ప్రముఖ రచయిత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జి రాధారాణి పరామర్శించి సుధా దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెన్నేటి సుధాదేవి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కీర్తించారు. ఆమె ప్రతేకంగా తెలుగు సామెతలపై 500 నాటికలు రాయడం తెలుగు వారికి గర్వకారణమని ప్రశంసించారు తెలుగు అకాడమీలో 3 దశాబ్దాల పైగా డిప్యూటీ డైరెక్ట్ గా పనిచేసితెలుగు భాషకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. గత 50 సంవత్సరాలుగా వంశీ ఆర్ట్ థియేటర్స్ కు సాంస్కృతిక సేవలందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమలో రాధా రాణి భర్త గాంధీ , దైవజ్ఞదర్మ, వంశీ రామరాజు , వంశీ ధర్, వంశీ కృష్ణ, తరంగిణి, జిపి ప్రసాద్, పాలగుమ్మి రాజగోపాల్, పొత్తూరి సుబ్బారావు, పి.వెంకటదాస్, రాంజీ నెల్లూరు,మేడిది రావు, రేలంగి నరసింహారావు,జలంధర చంద్రమోహన్, కళాకృష్ణ , స్మేరా రామరాజు, కళాబంధు వెంకట్రావు, కాకినాడ కృష్ణవేణి చింతలపాటి మూర్తి, కిషోర్ కుమార్, మంజుల అఖిల్, రామ సీత తదితరులు పాల్గొన్నారు.

### ఎయిర్‌టెల్ డిజిటల్ మోసాలకు అడ్డుకట్ట - 'సేఫ్ సెకండ్ అకౌంట్' ప్రారంభం



జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్: భారతీ ఎయిర్‌టెల్ వైస్ ఛైర్మన్ ఎండీ గోపాల్ విట్టల్, పెరుగుతున్న డిజిటల్ స్కామ్‌లు, మోసాల గురించి ఎయిర్‌టెల్ కస్టమర్లకు లేఖ రాశారు. ఫేక్ పార్సెల్ డెలివరీ కాల్స్, ఫిషింగ్ లింక్‌లు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల వంటి బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, వినియోగదారుల భద్రతకు ఎయిర్‌టెల్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆయన లేఖలో, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ యొక్క సేఫ్ సెకండ్ అకౌంట్ కాపాడటానికి రూపొందించబడిన సురక్షిత పరిష్కారం. ఈ అకౌంట్ డిజిటల్ చెల్లింపులను వారి ప్రాథమిక బ్యాంక్ అకౌంట్‌ల నుండి వేరుగా ఉంచుతుంది. మా నెట్‌వర్క్‌లో జరిగే ఏ నేరం లేదా మోసం అయినా ఎయిర్‌టెల్‌ను తీవ్రంగా బాధ పెడుతుంది. మీ భద్రత ఎల్లప్పుడూ మా అత్యంత ప్రాధాన్యతగా ఉంటుంది," అని గోపాల్ విట్టల్ అన్నారు

**సేఫ్ సెకండ్ అకౌంట్ ప్రత్యేకతలు:** సేఫ్ సెకండ్ అకౌంట్ ప్రధానంగా చెల్లింపుల కోసం ఉద్దేశించబడింది మరియు ఇది తక్కువ బ్యాలెన్స్ మాత్రమే కలిగి ఉండి, దానిపై వడ్డీని కూడా ఆర్జిస్తుంది. ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ క్రెడిట్‌ను అందించదు కాబట్టి, కస్టమర్‌లు ఈ అకౌంట్‌లో పెద్ద మొత్తంలో డబ్బు ఉంచాల్సిన అవసరం లేదు. ఖాతా తెరవడం: ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ ద్వారా త్వరగా మరియు సులభంగా తెరవవచ్చు. పేమెంట్స్ బ్యాంక్ ట్యాబ్‌కు వెళ్లి, ఆధార్ మరియు పాన్ –ఆధారిత కేవైసీని పూర్తి చేసి, ఎంపిఎన్ సెట్ చేసి, లావాదేవీలను సురక్షితంగా ప్రారంభించడానికి అకౌంట్‌కు డబ్బు జమ చేయాలి. డబ్బు జమ చేయడం: ప్రాథమిక బ్యాంక్ నుండి డబ్బును బదిలీ చేయడం ద్వారా లేదా ఏదైనా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ రిటైల్ పాయింట్ వద్ద నగదును డిపాజిట్ చేయడం ద్వారా ఈ అకౌంట్‌ను టాప్–అప్ చేయవచ్చు. లక్షలాది మంది తమ డిజిటల్ చెల్లింపులను ఆస్వాదిస్తూనే, అనధికారిక యాక్సెస్ మరియు మోసం నుండి తమ ఆర్థిక పరిస్థితిని కాపాడుకోవడానికి ఈ సేవ సహాయపడుతుంది.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాధవరం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : మినర్వా గార్డెన్స్ సరూర్నగర్ చంపాపేట్ లో ముద్దం వారి వివాహ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవంలో పలు పార్టీల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, 119 డివిజన్ సీనియర్ నాయకులు కె జంగయ్య, జి కృష్ణ యాదవ్, మహేందర్ యాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై ఆర్వో, ఏఆర్వోలకు శిక్షణ

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః గ్రామపంచాయతీ ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు గురువారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు ఎన్నికల నియమవళిపై ఎంపీడీవో లు శిక్షణ ఇచ్చారు. అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, స్క్రూట్నీ, ఆఫీళ్లు, గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలను మార్గదర్శకల ప్రకారం నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పోరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల ఎంపీడీవోలు హిమబిందు, అపర్ణ, వెంకయ్య, సంధ్య, ఎంఈవోలు పురన్‌దాస్, అక్బర్ తదితరులు ఉన్నారు.



### ఇంజాపూర్ సర్వే నంబర్ 126 ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని

# అడ్డుకున్న అధికారులపై నిర్మాణదారుల అరాచకాలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 26 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో కబ్జారాయుళ్లు బరితెగించారు. సర్వే నెంబర్ 126లోని సుమారు 400 గజాల ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశారు. ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా కబ్జా చేసి అందులో ఏకంగా ఇంటి నిర్మాణం చేపట్టారు.స్థానికులతో ఫిర్యాదు అందుకున్న రెవెన్యూ అధికారులు గురువారం రోజున కబ్జాను అడ్డుకున్నారు.సర్వే చేసి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించిన అధికారులు స్థలం చుట్టూ గుంత తవ్వి రక్షించారు.అక్రమ నిర్మాణ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.నిర్మాణంపై కోర్టు స్టే ఉండటంతో అధికారులు కూల్చకుండా పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.అయితే, కబ్జాను అడ్డుకునే సమయంలో అక్రమ నిర్మాణం చేపట్టిన స్వామి, విజయ్‌కుమార్ బెదిరింపులకు గురిచేశారని రెవిన్యూ అధికారులు తెలిపారు.అంతే కాకుండా కబ్జాను ఆపాలని కోరిన తమపై బూతులతో రెచ్చిపోయారని రెవెన్యూ అధికారులు తెలిపారు. తాము ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణం ఆపబోమని, మీకు దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరించారన్నారు. తిరిగి తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారని అధికారులు వాపోయారు.

# ప్రతి కాలనీ సమస్యలు దశలవారీగా పూర్తి చేస్తాం

### "కాంగ్రెస్ నాయకులు పర్యటన.. సమస్యల పరిష్కారానికి హామీ.."



బాలాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 27):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ పాత గ్రామం 2వ డివిజన్లో ప్రజలు అనేక సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో పర్యటించారు.మున్సిపల్ ఏ ఈ హరీష్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్‌తో కలిసి చేసిన ఈ పర్యటనలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామస్తులు మాట్లాడుతూ.. 25 ఏళ్ల క్రితం వేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా దెబ్బతిందని, మాన్‌హోల్స్ దెబ్బతినడంతో మురుగునీరు వీధుల్లోకి చేరి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. అలాగే వాటర్ పైప్‌లైన్లు సరిగా పనిచేయకపోవడం, కొన్ని ప్రాంతాల్లో కరెంట్ స్తంభాలు మార్చాల్సిన అవసరం ఉన్నదని ప్రజలు తెలిపారు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలన్న డిమాండ్‌ను 2వ డివిజన్ ప్రజలు తమ ముందు ఉంచారని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకునేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల దృష్టికి అంశాన్ని తీసుకువెళ్తామని, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఏఈ హరీష్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, బోయపల్లి వెంకటరెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, పగడాల మురళి, నందు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎలకొండ భోజి రెడ్డి దశదిన కర్మ...

### మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 27):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కీ.శే. ఎలకొండ భోజీ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి భోజీ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరమపదించిన భోజీ రెడ్డి పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను ఆయన స్మరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్యాదవ్, నాయకులు మాజీ ఎంపీటీసీ కందడి శ్రీరామ్ రెడ్డి, ఎలకొండ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన పిల్లి అలివేలు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం రాత్రి మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, స్థానిక నాయకులు మారపాకుల రమేష్‌లు మాజీ వార్డుసభ్యులు, గ్రామస్థులతో కలిసి గురువారం అలివేలు పెద్దకుమారుడు పిల్లి మోహన్, కుటుంబీకులను పరామర్శించి 4వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించినవారిలో మాజీవార్డుసభ్యులు రడంపల్లి రమేష్, గ్రామస్థులు పోలె స్వామి, బండపల్లి రాజు, శ్రీను, అంజయ్య తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి రేవంత్ మిత్రమండలి జిల్లా అధ్యక్షుడి తోడ్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పాకిల్ల యాదయ్య భార్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ వర్కింగ్‌ప్రెసిడెంట్ జింకల భాస్కర్ మృతురాలి కుటుంబీకులకు తోడ్పాటునిచ్చారు. ఈ సందర్భంగా రేవంత్‌మిత్రమండలి మండల అధ్యక్షులు హుస్సేన్, ఉపాధ్యక్షులు అన్నెపాక మహేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం మృతురాలి భార్య యాదయ్యను, కుటుంబీకులను పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు.మృతురాలి కుటుంబీకులను పరామర్శించినవారిలో కాంగ్రెస్, రేవంత్‌మిత్రమండలి నాయకులు సూధిని గోవింద్‌రెడ్డి, ఎమ్మె బీరయ్య, ఎమ్మె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తప్పవు

- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో బెల్ట్‌షాపులు న డిపేవారిపై చట్టపరమైన చర్యలు
- ఫంక్షన్‌హాళ్ళు, హోటళ్ళు, ఫాంహౌజ్‌ల్లో మధ్యం పార్టీలు నిషేధం. తప్పనిసరి అయితే ఎక్సైజ్‌శాఖ ముందస్తు అనుమతి పొందాలి
- నాటుసారా తయారీ, విక్రయాలతో పాటు నల్లబెల్లం, ఆలం (పటిక) నిల్వవుంచినా, సరఫరా చేసినా కటకటాల్లోకే : వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల , ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో కోడ్ ఉల్లంఘనకు పాల్పడేవారిపై కఠినచర్యలు తప్పవని ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్ తెలిపారు. ఎన్నికల కమీషన్, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామాలలో ఎలాంటి బెల్ట్‌షాపులకు అనుమతి లేదని, ఎక్కడైనా అక్రమంగా మధ్యం విక్రయాలు జరిపే కిరాణాషాపులు, హోటళ్ళ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈమేరకు గురువారం ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఫంక్షన్‌హాళ్ళు, హోటళ్ళు, ఫాంహౌజ్‌ల్లో మధ్యం పార్టీలు నిషేధమని, ఒకవేళ తప్పనిసరి అయితే ఎక్సైజ్‌శాఖ నుండి ముందస్తు అనుమతి పొందాల్సివుంటుంద ని సి.ఐ పేర్కొన్నారు. అదేవిధంగా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే బైండోవర్ చేయడం జరుగుతుందని, నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక (ఆలం) వంటివి సరఫరా చేసినా, నిల్వ వుంచినా అలాంటి వారికి కటకటాలు తప్పవని హెచ్చరించారు. ప్రజలంతా ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించి ఎక్సైజ్‌శాఖకు సహకరించాలని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ కోరారు.

